గోలకొండ పత్రిక

103510

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N 45 — హైదరాబాదు—దక్కన్. — REGISTERED No M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర ఆషాఢ శు॥ ౧౪ బుధవారము. (౧౩ జూలై ౧౯౨౭) { సంచిక ౩౦.

మొగలు ప్రభుత్వము

(జి ఆర్ రావుగారు)

(౨)

మొదటి వ్యాసమునందు ప్రభుత్వముయొక్క ముఖ్యాంగములగూర్చి సంగ్రహముగ నివేదించియుంటిని. ఈ వ్యాసమునందు కేంద్ర ప్రభుత్వవిధానము విశదీకరించుటకు ప్రయత్నించెదను

పవిత్రగ్రంథమగు ఖురానునను సరించి రాజు ప్రజలయొక్క నాయకుడు అతడు ప్రజలయొక్క [illegible] బాధ్యుడు రాజుచేయు కార్యములు విమర్శించుట కెట్టిసంస్థయు ఇస్లాము ప్రపంచమున లేదు రాజే సర్వాధికారి, అతడే శాసించువాడు రాజుయొక్క నిరంకుశత్వము నాపుట కెవరికి అధికారములేదు. అతనిని పదభ్రష్టుని చేయదలచిన మతాచార్యుల (ఉలేమాలు) బహిష్కారపత్రము నిచ్చు ఇతరసాధనములు లేవు వారయినను రాజు ఖురాను ప్రకారము నడువకపోయినను, ఇస్లాము మతమునకు హాని కలుగుచున్నను రాజు అసమర్థుడయినను [illegible] ఆక్షేపపత్ర మిచ్చెదరు. దీనిని ఆచరణలో [illegible] అల్లరిజేయుటయే సాధనమయి యుండెను

మొగలు చక్రవర్తులకు మంత్రులసంఘము లేదు. చక్రవర్తి ఎవరిని ముఖ్యాధికారులుగ [illegible] అధికారులందరు [illegible] లోబడియుండువారు. చక్రవర్తి „దివానెఖుల్" [illegible] ప్రధానమంత్రిగా చేసినను [illegible] న్యాయమూర్తి (ఖాజీ) సేనానాయకుడు వీరందరు ముఖ్యాధికారులు. నాల్గురు [illegible] చక్రవర్తి వారితో కూడ ఆలోచించి [illegible] ఆలోచించుచుండును. అయినను రాజ విషయములు చక్రవర్తియే మంత్రులయొక్క గలసి విచారించుచుండెడివారు. చక్రవర్తి అభిప్రాయమునకు ఏ అధికారియైనను ఎదురు జెప్పజాలకుండెను

ఇస్లాముమత నిబంధనల ప్రకారము రాజు ముఖ్యధర్మములలో నొకటి ప్రజలను పాలించుట, రెండవది మతవ్యాపకము, సంరక్షణము మొదలగు విషయములగూర్చి ముసల్మానులవలన 'జకత్' అను పన్ను వసూలు చేయుచుండెను ఇది ప్రభుత్వపు ఆదాయముయొక్క [illegible] యుండును [illegible] మసీదులు కట్టించుటకును, ఫకీరులకు దానములు చేయుటకును ఇతర మతవిషయములకును వెచ్చించుచుండెను.

ప్రభుత్వముయొక్క ముఖ్యశాఖలివి:—

౧ ఖజానా, భూమ్యాదాయము
౨ చక్రవర్తి మందిరముల పాలనము
౩ సైనికవేతనము లెక్కలు
౪ న్యాయపరిపాలనము
౫ మతవిషయములు, దానములు
౬ ప్రజా [illegible]
౭ పిరంగులు
౮ [illegible]

ప్రధానమంత్రి

ఇతనికి 'వజీరు' అను నామాంతరముగలదు. ఇతని ఆధీనమున ఇతరశాఖల విచారణ [illegible]. ప్రత్యేకముగ భూమ్యాదాయ పరిపాలనముండెను. రాజ్యప్రముఖ్య విషయములందు [illegible] మంత్రియే [illegible] నడుపవలసియుండెను.

వేతనముల మంత్రి

ఇతనికి 'బక్షి' అని పేరుగలదు. మొగలు ప్రభుత్వమునందు ప్రతి ఉద్యోగియు [illegible]! ఈ మన్సబుదారుల వేతనములు 'బక్షి' ద్వారా నొసగబడుచుండెను. ఈ లెక్కలుంచుట ఇతని ముఖ్య [illegible] కార్యభారము. [illegible] ఈ అధికారికి సహాయులు కూడ నియమింపబడిరి.

రాచనగర మంత్రి

ఇతడు ముఖ్యాధికారిగ [illegible] యుండెను రాచనగరు పరిపాలన మంతయు ఈ యధికారి యాధీనమున నుండెను. రాజాస్థానము [illegible] ఇతడు [illegible] రాజనగరు యుద్యోగులందరును ఇతనికి లోబడియుండిరి రాజుయొక్క ఆదాయ వ్యయములు, భోజనఖర్చుల లెక్కలు, సామానులు మొదలగునవి కాపాడుటయు ఇతని ముఖ్యవిధులు. ఈ యధికారియే రాజుగారి ప్రధాన [illegible] ఏర్పాటులను చూచుచుండెను

న్యాయశాఖ మంత్రి

చక్రవర్తియే ప్రధాన న్యాయాధికారి. బుధవారము నాడు సభ జరిపి తీర్పుజెప్పువాడు. కాజీ ప్రధానన్యాయమూర్తి. సాక్షులు ముసల్మానులయి యున్న వ్యాజ్యములందేగాక, హిందూ ముసల్మానుల వ్యాజ్యములందును కాజీ న్యాయస్థానమునందే తీర్పుగావింపబడుచుండెను. 'ముఫ్తీ' అను అధికారి న్యాయశాస్త్రములను పరిశీలించి [illegible] చెప్పుచుండువాడు. కాజీతీర్పు వినిపించువాడు. కాజీకిక్రిందయున్న [illegible] ప్రభుత్వ [illegible] కొంతవరకు [illegible] యుండిరి. ప్రధాన కాజీకి „కాజీల్ కుజ్జాత్" అని పిలుచుచుండిరి. ప్రతి పట్టణమునందును కాజీ యుండెను. ముఫ్తీలు [illegible] న్యాయశాస్త్రములు [illegible] యుండెను.

సత్ప్రవర్తక మంత్రి

ఇతనికి „ముహతసిబ్" [illegible] ఇతడు ప్రజలు [illegible] చూచుచుండువాడు. [illegible] మద్యపానము, జూదము, వ్యభిచారము మొదలగు [illegible] ఇతడు [illegible] సంచారము చేయువాడు.

మైసూరునందు గోవులు

మహాత్మా గాంధీగారు యంగు ఇండియా పత్రికయందు విమర్శనకై ఈలేఖ ప్రకటించి యున్నారు:—

గోహత్యలు క్రింద సూచించిన విధానము వలన ఆగిపోవును.

(౧) ప్రభుత్వము మార్కెట్టునందు విక్రయమునకు వచ్చు ప్రతిగోవును ఖరీదు చేయవలయును.

(౨) ప్రతి పురము, పట్టణములందు క్షీరశాలలు ప్రభుత్వము యేర్పరుచవలయును.

(౩) తోళ్లు, బొక్కలు మొదలగు వానికొఱకు స్థానము లేర్పరచవలయును. చనిపోయిన పశువుల కోసవలయును.

(౪) ప్రభుత్వము ఆదర్శప్రాయకమగు క్షీరశాలలు స్థాపించి ప్రజలకట్టి విధానము గఱపవలయును.

(౫) మేతకొఱకు కంచెలు ఏర్పాటు చేయవలయును. దానిపై పన్ను తీసికొనరాదు. విదేశములనుండి గోసంరక్షణ నిపుణుల పిలపించి ఇచటివారికి ఆపద్ధతులు నేర్పవలయును.

(౬) ఈ విషయమై ప్రత్యేక కార్యాలయ ముండవలయును.

ఈ పయోగపడని గోవులనుంచిన ప్రభుత్వమునకు అమితమగు వ్యయమగుననుట నిశ్చయమే. అయినను ప్రభుత్వ మది భరించవలయును. ఇతర విషయముల వలన అనగా తోళ్లు, బొక్కలు, ఎరువు, మొదలగు వాని వలన లాభము చేకూర గలదు. వీనితోపాటు మంచి గోవులనుంచి పాలు, నెయ్యి, మొదలగునవి విక్రయించవచ్చును. మన దేశములో ప్రతి విషయము శాసన రూపముగ నుండవలయునని పరిపాటు అయినది. ఇంతవఱకు శాసనముల భారము అధికమయినది. కనుక శాసన ముండవలయునని కోరుట అనౌచిత్యము. మన శాస్త్రములందు రాజు గోబ్రాహ్మణ రక్షణ చేయవలయునని కలదు. గోశబ్దమునకు పాలిచ్చు పశువులకేగాక బీదలు, అనాధులను కూడ అన్వయించును. బ్రాహ్మణుడనగా విజ్ఞానులును, అనుభవజ్ఞులును. కాని నేడు హిందూ రాజులే సంరక్షణమున కసమర్థులయి యున్నారు.

నూతనఢిల్లీ

జేమ్సు కజిన్సుగారి విమర్శనము

రమ్యమగు భారతదేశమునకు దృష్టిభావ్యముగ ఈ నూతన ఢిల్లీనగరమున్నది. నగరమున భవనములు నిర్మింపబడుచున్నపుడు నేను రెండు పర్యాయములు ఢిల్లీకి వెళ్ళియుంటిని. భవనముల ప్లానులు నిర్మాణము అసహ్యముగ నున్నట్లు తోచెను. పనియంతయు ముగిసిన పిమ్మట నగరము రమ్యముగ నుండునేమోయని తలచితిని. కాని నగరమంతయు అసహ్యముగను సర్వసామాన్యముగ నున్నది. భావోద్రేకమును పురిగొల్పుటలేదు. ప్రశంసార్హమగు నైపుణ్యమును ప్రకటించుట లేదు. నేను శిల్పినిగాన ఈ శాస్త్రవిషయమై కొంత అభిమానము అభిరుచి గలదు. భవనములు నివాసయోగ్యములుగ నుండుటయే కాక శిల్పకారుల సౌందర్య గ్రహణ పాటవత్వమును నిదర్శించునవిగ నుండవలెను. బ్రహ్మాండమగు భవనములు ఇంజనీయరులకు లాభకరమైనవి కావచ్చునుగాని శిల్పకళా నైపుణ్యమును ప్రకటించునవి కాజాలవు. కళాకాంతిలేని భవనములు చెఱసాలలవంటివి. ఇట్టివానిని చూడగనే స్తబ్ధత్వము ఏర్పడును. ఢిల్లీయందుండువారికి స్తబ్ధత్వము సామాన్యముగ నుండగలదు. ఢిల్లీనగర నిర్మాణమునందు కళాభిరుచి కనపడుటయే లేదు. అచ్చటచ్చట అతుకులవలె ప్రాచీన కళా విశేషములు కనపడుచున్నవి. హిందూరాజులు మొగలురాజులు దేశమునందంతయు రమ్యమగు భవనములను నిర్మించియున్నారు. నూతన ఢిల్లీ భవనములందలి భారత శిల్పకళా విశేషములు పాపపరిహారార్థమై నిర్మింపబడినట్లున్నవిగాని పుణ్యకార్యములవలె సమగ్రముగ లేవు. (ఆంధ్ర)

భారతీయ స్త్రీ ధర్మములు

అనుముల వేంకటసుబ్రహ్మణ్య శర్మగారు

స్త్రీసంస్కార క్రమము

స్త్రీలకు వివాహముతప్ప దత్పూర్వము జరుపవలయు గర్భాధానాది కర్ణవేధాంతములైన సంస్కారము లన్నియు నమంత్రకముగా జరుపవలయును.

శ్లో॥ పురాకల్పేతునారీణాం మౌంజీబంధన మిష్యతే
అధ్యాపనంచ వేదానాం సావిత్రీ వాచనంతథా

అను యమస్మృతి వచనమును

"ద్వివిధాః స్త్రియః (౧) బ్రహ్మవాదిన్యః (౨) సద్యోవధ్వశ్చ తత్ర బ్రహ్మవాదినీనాం ఉపనయనం అగ్నీంధనం స్వగృహేభైక్ష్యచర్యా ఇతి.

(౨) సద్యోవధూనాం ఉపనయనంకృత్వా వివాహఃకార్య ఇతి. అను హారీత వచనమును, నిర్ణయసింధు కారుడుదాహరించి యిది యుగాంతర విషయమని వ్రాసినేసెను.

ఇందువలన బూర్వమొకప్పుడు ద్విజబాలికలకు నుయితము విద్యావిధాన మేర్పడి యున్నదని మాత్రము తెలియుచున్నది. వారి వివాహ విధులలోని నవీన సంస్కారములనుబట్టి యిదియీవల తొలగింప బడియుండవలయును. కనుక పూర్వవివాహ పద్ధతు లెట్లుండెనో పరికింతము.

స్త్రీవివాహ వయోనిర్ణయము

ఈ విషయమున బరాశర మాధవములోని శ్లోకము;

శ్లో॥ జన్మతోగర్భాధానాద్వా పంచమాబ్దాత్పరంశుభం
కుమారీవరణందానం మేఖలా బంధనంతథా

అను వచనమునుబట్టి గర్భాధాన ప్రభృతి ౫వ సంవత్సరము రాకమునుపు బాలికకు వివాహము చేయగూడదను నియమము గాన వచ్చుచున్నది. కావున జననాదిగా 5 సంవత్సరములు ౨ మాసములైనది మొదలుకొని ఈక్రింది

శ్లో॥ త్రింశద్వర్షషోడశాబ్దాం భార్యాం విందేతనగ్నికాం

అను శ్లోకమునుబట్టి ౧౬ సంవత్సరముల వయస్సు పూర్ణమగునవఱకును నామె వివాహకాలము పరిగ్రహింప బడుచున్నది.

ఈవిషయమున నేటివఱకును నాచరణయందున్న ధర్మశాస్త్రములన్నింటిని బర్యాలోచించినచో ౨ పక్షములు గానవచ్చుచున్నవి. అందొకటి కన్యరజస్వల యగుటకు పూర్వమే వివాహిత కావలయుననే పక్షము. రెండవది రజస్వలయైనను దోషము లేదనియు నామె సద్వృత్తమే గణనీయమైనదనియు నిట్టి సద్వృత్తకు ౧౬ సంవత్సరముల లోపల నెప్పుడైనను వివాహము చేయవచ్చుననుపక్షము.

కన్య రజస్వల కాకమునుపే వివాహము చేయవలయునను వారు ప్రమాణములుగా గ్రహించు వచనములు.

సంవత్సరాత్మ మాతాచైవ పితాచైవ జ్యేష్ఠభ్రాతా తథైవచ
త్రయస్తేనరకం యాంతి దృష్ట్వా కన్యాంరజస్వలాం

ఇచ్చట కన్యాశబ్దమవివాహిత బాలికా పరము గానున్నది.

హారీతః॥ పితుర్గేహేతుయాకన్యా రజః పశ్యత్యసంస్కృతా
సాకన్యావృషలీజ్ఞేయా తత్పతిర్వృషలీపతిః

దేవలాత్రి } పితుర్గేహేతు యాకన్యా రజః పశ్యత్యసంస్కృతా
కశ్యపాః } భ్రూణహత్యాపితుస్తస్యా సాకన్యావృషలీస్మృతా
యస్తాం సముద్వహేత్కన్యాం బ్రాహ్మణోజ్ఞానదుర్బలః
అశ్రాద్ధేయమపాంక్తేయం తం విద్యాద్వృషలీపతిం.

ఈ పక్షమునే యత్యధికముగా పాటించు పరాశరుని మతమిట్లున్నది.

శ్లో॥ అష్టవర్షా భవేద్గౌరీ నవవర్షాతు రోహిణీ
దశవర్షా భవేత్కన్యా అతఊర్ధ్వం రజస్వలా.

ఇతని అభిప్రాయము ౧౦ సంవత్సరములు మీఱకముందే బాలికా వివాహము ముఖ్యమని.

కన్య రజస్వలయైన పిమ్మట నుయితము వివాహము చేయవచ్చునను వారు గ్రహించు వచనములు.

విష్ణుమతము॥ ఋతుత్రయ ముపాస్యైవ కన్యాకుర్యాత్స్వయంవరం

వివాహము కాక మున్నె రజస్వలయైన కన్య పితృశాసనమును నిరీక్షింపక తనంతటతానే స్వయంవరమున నొకని పెండ్లాడవలెను. కాని యింకను పెండ్లాడకుండరాదని దీని భావము.

ఈ యభిప్రాయమే యీ క్రింది

శ్లో॥ త్రీణివర్షాణ్యృతుమతీ కాంక్షేత పితృశాసనం

అను బోధాయన వచనమువలనను

శ్లో॥ త్రీణివర్షాణ్యుదీక్షేత కుమార్యృతుమతీసతీ
ఊర్ధ్వంతుకాలాదేతస్మా ద్విందేత సదృశంపతిం

అను మనువచనము వలనను బలపఱుప బడుచున్నది. అయినను నీ వచనములు విపద్ధర్మములుగా పాటింపబడినవి కాని ముఖ్యధర్మములుగా జెప్పబడలేదు. ముఖ్యవిషయములు నీ క్రింది మను వచనాను సారముగా గ్రహింప దగియున్నది.

శ్లో॥ త్రింశద్వర్షోవహేత్కన్యాం హృద్యాం ద్వాదశవార్షికీం
త్ర్యష్టవర్షో(ష్టవర్షాం వా) ధర్మే సీదతి సత్వరః

ఇదియు ముఖ్యపక్షము గాదను వచనములు నుయితము న్నవి.

యమః॥ కన్యాద్వాదశ వర్షాణి యాఽప్రదత్తా వసేద్గృహే
భ్రూణహత్యా పితుస్తస్యా సాకన్యావరయేత్స్వయం

ఇందు ౧౨ సంవత్సరములు దాటినను వివాహముచేయకున్నచో నామె తండ్రి దుష్టుడని చెప్పబడినదే కాని యింకా నామెయు దుష్టయగునని కాని వరుడు దుష్టుడగునని కాని చెప్పబడలేదు. యుక్తియు వారి వివాహనుగ్రహము నంగీకరించి యున్నది. కూడును.

(సశేషము)

కేంద్రసంఘ వార్తలు

ఒక సిక్కు కవి

మామిత్రులును, విద్యాప్రియులును, దేశభాషాభిమానులును, ప్రస్తుతము కరీంనగరం జిల్లా జగిత్యాల తాలూకాయందు విద్యాశాఖ నాయబుగా పనిచేయుచున్నను. మా. రా. శ్రీ కె. రామకృష్ణారావుగారు బి. ఏ. బి. టి. మాకిట్లు వ్రాయుచున్నారు —

అయ్యా,

నేను ఆంధ్రలోకమున కొక నిజాంరాష్ట్రాంధ్ర విషయిక కవినిగూర్చి ప్రకటింపవలసి, సెలవిచ్చుచున్నాను. తాళపత్ర గ్రంథ సంగ్రహణము, శాసనపరిశోధనము, నవీనసారస్వత పునరుజ్జీవనము, నూతన పర్వములు జరుగుచున్న నీకాలమున నొక సిక్కునికి కవిని, నిజాంరాష్ట్రాంధ్ర ప్రపంచమునకు పరిచయము చేయ మహారాష్ట్ర విహారాంధ్రకారు ముక్త దూరగ్రామవాసియును, సిక్కు మతావలంబియగు కవిసిపాయిలాంటి దొలగించి తెనుగు బాసరంగ బరుపవలెనని చున్నాను. తెలుగు మాతృభాష కాని విజ్ఞాన వంతులకు హృదయాకర్షకమగునని గాక! స్వభాషను జేయక తెనుగున కవితారచనయు పాండిత్యము సంపాదించెను. సిక్కు జాతికి చెందినవారు వీరియొక్క ప్రస్తుతవయస్సు (౬౩) వ సంవత్సరము. నివాసము కరీంనగరము జిల్లా జగిత్యాల తాలూకా, గ్రామము పెద్దమ్మ. శాస్త్రములు ఆంధ్రము సంస్కృతము ఉర్దూ, హిందీ, పారసీక భాషలందు కవిత్వము చెప్పుచున్నారు. బాల్యమునుండి కవిత్వమందభిరుచి గలిగి, యనేకములగు రచించిన గ్రంథముల పేర్లుగొన్ని క్రింద పొందుపరచుచున్నాను —

౧. విద్యావివేక కల్పము
౨. ప్రతాప భాస్కర విజయము
౩. పద్మిని ప్రభావము.
౪. శ్రీకృష్ణశతకము
౫. శ్రీరామశతకము.
౬. రామసింహా శతకము
౭. స్నేహ పరీక్ష.
౮. కవిరాజ ప్రభావము
౯. గురురాజ ప్రభావము.
౧౦. వేదాంతాధ్యాత్మ్యలు మొదలగునవి

ఈ గ్రంథములన్నియు హస్తలిఖితములై వీరియింటియందున్నవి. ఇంతవరకు పూర్వము వీరికవిత్వము ముఖతః పరిసరములందు వ్యాపించి వ్యవహరింపబడుచున్నదే గాని ముద్రింపబడలేదు. ఇకనైన ముద్రింపబడనిచో వీరి గ్రంథములన్నియు శిథిలములై యదృశ్యములవగా నిరుపయోగములై పోవునను భయముగలదు. కావున ఆంధ్రాభిమానులతో జేయు విజ్ఞాపనమేమనగా, ప్రస్తుతము రాష్ట్రమునందు ప్రకటింపబడుచు క్రమముగ జరుగుచున్న యీమాస పత్రికలయందైన నచ్చొత్తింపదగిన వాక్యములు.

పైవిషయముగురించి యెనిమిదవ కవివే వ్రాయబడిన గ్రంథముల ముద్రిత ప్రతులను సేకరించి, వాని పైన విమర్శనపూర్వక వ్యాసములను వ్రాసి, మాపత్రిక ప్రకటనార్థము పంపింపవలెనని శ్రీ రావుగారిని వేడుకొనుచు కేంద్ర సంఘము పక్షమున వారికి ప్రత్యుత్తరము వ్రాయనైనది. జగిత్యాల గ్రంథాలయము వారు గూడ, ఈ విషయమున శ్రద్ధవహించి, వానిని శిథిలముగాకుండ భద్రముగా గాపాడి యుంచవలెనని ప్రార్థించుచున్నాము. ఒకవేళ ఆ గ్రంథములు అచ్చుపడ, భద్రముగా నుంచబడజాలనిచో, పరిశోధన సంఘమువారికైన బంపించినయెడల హైదరాబాదులోని శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయమునందు పరిశోధక సంఘమువారిచే వివరముగ సంపాదింపబడిన గ్రంథములతో వీనిని గూడ జాగ్రత్తపరచుటకు అవకాశము గలదు.

ఓరుగల్లులోని కాకతీయ గ్రంథమాలవారును, గద్వాలలోని శ్రీవేంకటేశ్వర గ్రంథమాలవారును, నల్లగొండలోని విజ్ఞానప్రచారిణీ గ్రంథమాల వారును, ఈ రామసింహకవిగారి విరచితమగు గ్రంథములలో నేదైనను ప్రకటింపుటకు వీలున్నచో ముద్రించి తోడ్పడ ప్రార్థితులు. మనదేశములోని ఆంధ్రవ్యాపకమగుచున్న పై కవిగారి కవిత్వ ప్రతిభతో ఆంధ్ర ప్రపంచమునకు పరిచయము గలిగించు భాగ్యము సమకూర్చవలెనని కోరుచున్నాము.

మానుకోట నివాసులును, ప్రజాహితకార్యములందు చెప్పరాని యుత్సాహము జూపునట్టి ఆంధ్ర భాషాభిమానులగు శ్రీ నాగెల్లి వేంకటగారి దృష్టి ఈ విషయమును నాకర్షించుగాక! స్వజాతీయ సోదరుని అద్భుత కవిత్వ పుణ్యమున జనవిజ్ఞానమై విస్మృతిపాలగుచుండ వారి రచించియున్నట్టి గ్రంథములను బయల్పరచుటకు తమ సహాయమొసగి విశిష్టమగు సాహిత్యసేవ నొనర్చి కీర్తిగాంచుటకు సాహసించవలెనని సూచించుచున్నాము.

తెలుగు టైపురైటరు

శ్రీమాన్ శేషాద్రి వేంకట రామానుజాచార్యులుగారు (పదేండ్ల క్రిందట) తెలుగు టైపురైటరును నిర్మాణమొనర్చి గనిపెట్టియున్నారు, కాని దాని నమలులోనికి దెచ్చుటకై ద్రవ్యసహాయము లభింపక పోవుటచే ఇంతవరకు వేచియుండి యాలస్యము చేయవలసివచ్చినదని వ్రాయుచున్నారు. భాషాభివృద్ధికి సాధనములగు ఆధునిక పరికరములన్నియు మనకున్నచో గాని, ఆంధ్ర భాషాభివృద్ధి సత్వరముగా గానేరదు. ఎన్ని యో నూతనోద్యమములు ద్రవ్యసహాయము లేకపోవుటచే విజృంభించుట లేవు. నూతన కల్పనాశక్తిగల యువకుల యుత్సాహతేజము తగిన ప్రోత్సాహములేకనే యణగారినచో, మనము వృద్ధిమార్గమున కెట్లు పోగలము? కనుక మనదేశములోని ధనసంపన్నులలోని విద్యాప్రియులు దేశీయ సోదరునికి, తగిన ప్రోత్సాహమును, వ్యావహారిక సహాయమును నొసగి, వారి యుద్యమము కొనసాగునట్లు చేయవలెనని గోరుచున్నాము.

తెలుగు టైపురైటరు నిర్మాణమును గురించి, సరియైనవివరములతో ద్రవ్యసాయ మెంతగావలయునో సూచించుచు నొక వ్యాసమును వ్రాయవలయునని ప్రార్థించినారము.

సుజాత

శ్రీయుత వేంకట రంగారావుగారు దేశముఖు పద్మారంగారావు, సుజాత పత్రికకై పదునైదు రూపాయిలు విరాళమిచ్చినారని వ్రాయుచున్నారు. ఆరుగురు బాధ్యులలోని ఆంధ్ర సారస్వతాభిమానులు శ్రీయుత రంగారెడ్డిగారు సుజాతపట్ల కలిగిన శ్రద్ధతో నట్టి ధనసహాయము చేసినందుకు కృతజ్ఞతా వందనము లర్పించుచున్నాము.

శ్రీశారద రుక్మిణీకల్యాణము

ఇందూరుపుర నివాసులును ఆగ్రోలుగంజీ సెక్రెటరీవారు పరాస్తవగారు వద్ద, శ్రీమాన్ వేదాంతం సీతారామానుజాచార్యులవారిచే రచింపబడిన పై గ్రంథము కృతజ్ఞతతో నందుకొంటిమి. పది పేజీలు గల ఈ చిన్ని గ్రంథము రుక్మిణీకల్యాణ చరిత్ర సంగ్రహముగా మృదుమధుర శైలియందు స్త్రీలు, యువకులు, పిల్లలు, పారాయణకు యోగ్యముగా నుండునట్లు గంధకర్త గారు వ్రాసియున్నారు. „పౌరాణిక కథాకాంక్షి" అను పల్లవితో సులభగ్రాహ్యమగు విధమున వ్రాయబడిన ౨౨ చరణములు గల పై గ్రంథము యొక్క వెల ౨ అణాలు నిర్ణయింపబడినది. కావలయు వారలు గ్రంథకర్తగారికి గాని శారదా ప్రెస్ వారికి గాని వ్రాసి తెప్పించుకొనవచ్చును. గ్రంథ రచయితలు తొలిపలుకునందు తెలిపినట్లు ప్రథమ ప్రయత్నమిదియు, ఆంధ్రదేశాభిమానులు ప్రోత్సహించినచో నవరసభరితమైన మరికొన్ని గ్రంథములను ఆంధ్రప్రపంచమునకు సమర్పించెదమని వ్రాసియున్నారు. శ్రీమాన్ ఆచార్యులవారికి తగువిధముగ ప్రోత్సాహము లభించునని నమ్ముచున్నాము.

జీవరక్షా జ్ఞాన ప్రచారిక మండలి విరాళము

మహాంకాళి జాతర సందర్భమున ఈ దినములలో సికింద్రాబాదు నగరు, పశుబలులు విరివిగా జరుగును. అగ్రజాతులవారుగూడ సికింద్రాబాదు నాల్గవ వార్డు సికింద్రాబాదునందు గొప్ప జాతరగా పరిగణింపబడి చుట్టుపట్టుగ్రామవాసు లిట్లేగాక నుదూర ప్రదేశములనుండి యెక్కువ జనులు వచ్చి కొలుచుట వచ్చుటకలవాటు గలరు. కొత్తకంటోన్మెంటు సమీపస్థ ప్రయాణీకుల సౌకర్యార్థము స్వకీయముగా రైల్వేవారు జీ. ఐ. పి. పేరుతో స్పెషల్ రైళ్లు నడుపుటకు ఏర్పాటులు జేసియున్నారు. ఈ జాతరయందు ఎలుకను ప్రాణసంకటముతో, నోరులేని పశువులు తమ సంగతులను జెప్పలేక క్రూరాత్ములచే హింసింపబడుచున్న ఆర్తనాదము గావించుచుండ, స్త్రీలు, బంగారాలంకార భూషితులై ముస్తాబుచేసుకొనువారలై కూర్చుండి ఆనందించుట యును, పురుషులు నాకెంతయు జాలి లేక బజారుల లో విహరించుటయును, ఈ వింత జాతరను మరింత అన్నె మెప్పు పవిత్రమొనరించుచున్న వి. పశుబలులను, ప్రాణహింసను, మాన్పుటకై మండలివారును, స్వస్తి దళవారలెంతో శ్రమతో, దక్షిణ మానవ సేవాసమితివారును, ప్రయత్నము జేయుచున్నారు. కరపత్రములను లఘుపుస్తకములను, ఉచితముగా పంచిపెట్టి పశుహత్యలనమానుషముగా సాత్త్విక పూజావిధానమును ప్రవేశ పెట్టుటకై విజ్ఞానప్రచారము గావింప బడుచున్నది జాలిగొల్పు కీర్తనలను భజనలను, ఉపన్యాసములను, ఇచ్చుచు ప్రజలను బలుల నాకర్షించుచున్నారు. ఇంతియేగాక హింసకులను తత్సంబంధీకులను ఆపుచుకొనుటకై పోలీసు, వైద్య, వండ్రోసాయములను అవలంబించుచున్నారు. వీరిలో అధిక కార్యనిర్వాహకులు పొగాకు, రాయ శ్రీ ఎస్. వ్యాసరావుగారు, వారిమిత్రులును, భాగ్యారెడ్డి వర్మగారు, వారి అనుయాయులును, ముఖ్యముగా జేర్చుకొనతగినవారు. గతసంవత్సరము మండలివారు హైదరాబాదు రెసిడెన్సీలో మండలివారికి విరాళము అనుగ్రహించిరి. ఈ సంవత్సరమున శ్రీయుతులు, దేశముఖ్ శ్యామరావు, [illegible] హస్త, అధి [illegible] కారణసంగ్రహముగా [illegible] వారలు శ్రీయుత [illegible] గారు [illegible]

వివిధ విషయములు

ఫార్వర్డు పత్రికా నిషేధము.

కామన్సు సభలో ఫార్వర్డు పత్రికను బర్మా ప్రభుత్వమువారు నిషేధించుటకు కారణము తెలుపుటకు ఇండియా సహాయ మంత్రులగు వింటర్టన్ గారిని ప్రశ్నించగవారు పత్రికయందు తేబరు పక్షమునకు వ్యతిరేకములగు వ్యాసములు వెలువడుచుండుటచే ప్రభుత్వమువారు నిషేధించిరని ప్రత్యుత్తరమిచ్చిరి.

ఆంగ్లో ఇండియనులకు ఓడ్వైయరుగారి హితవు

ఆంగ్లో ఇండియనులు తమ హక్కుల సంరక్షణము జేసికొన వలయుననియు, లేనిచో రాయలు కమిషన్ వారు యేది సెలవంగక నష్టము కలిగించెదరేమో యనియు, కాన వీరు ఆందోళనము సలుప వలయుననియు, లండను నగరమున ఓడ్వైయరుగారు ప్రసంగించుచు సూచించిరి.

నైజాము మద్రాసు ప్రభుత్వముల తగవు

నైజాముగారి రెవిన్యూ అధికారులకును మద్రాసు ప్రభుత్వ రెవిన్యూ అధికారులకును బళ్లారి సరిహద్దులలో తగవు కలిగెను. ఆ సందర్భమున నైజాముగారి అధికారులు ఆయుధములతో బెదరించిరట. అందువలన మద్రాసు ప్రభుత్వమువారు నైజాముగారిని మందలించుచు వ్రాసిరని తెలియుచున్నది. (ఆంధ్ర)

భారత శాసన సభ

అగష్టు సమావేశము సమీపించుటచే అనధికార సభ్యులప్పుడే తీర్మానములను గూర్చియు ప్రశ్నింప ప్రారంభించిరి. ఈ సభయందు రాజ ప్రతినిధిగారు యలు కమిషను గూర్చి ప్రకటించెదరట. స్కీను కమిటీ నివేదికపైన చర్చ జరుగునట్లు తెలియుచున్నది.

(౪ వ పేజి తరువాయి)

టస్ట్రీపసన్నులై నూటపదియారు రూపాయిల విరాళము దయచేసిరి.

ప్రబోధ చంద్రిక.

మంథెననుండి శ్రీయుతులు వెంకటరాజన్న అవధాని, లోకేగారి లక్ష్మణ శర్మగార్ల సంపాదకత్వము క్రింద పైపేరుతో నొక లిఖిత మాసపత్రిక వెలువడినది. సంపాదకుల దయతో నంపబడిన ప్రబోధచంద్రిక ప్రథమసంచిక నకృతజ్ఞతతో నందుకొంటిమి. అష్టకాలాజనుండు, ఉత్తమమైన వ్యాసములు, రసవంతమైన పద్యములు, వివిధవిషయములు కిందు కలవు. ఇందు వానిని పత్రికాధిపతులు తమపత్రికలయందు ముద్రించుట కవకాశమొసంగిన, కార్య నిర్వాహకులయందు గల నూతనోత్సాహము పెంపొందిన అనేకవిద్యావ్యాసంగములు వారిని పురికొల్పును. మంథెన (మంథెన) పూర్వపు విద్యాపీఠము, వేదముల కొలువు. కాలక్రమమున ఇప్పుడది ప్రాభవము గోలుపోవుచున్నది. కాని కొందరు విద్యాభిమానుల ప్రయత్నమువలన నూతనోద్యమములు వెలువడ నారంభించుట శుభసూచకము. పూర్వపు ప్రాభవము బడయుటకు స్థానికులభిమానముతో కృషి సేయుదురు గాక!

మా. హనుమంతరావు కార్యదర్శి

ప్రభుత్వోద్యోగులు : ఖద్దరు

మద్రాసు ప్రభుత్వమువారు ఖద్దరు నిధికి ప్రభుత్వోద్యోగులు సహాయము చేయగూడదని ఉత్తరవు చేసినట్లు మహాత్ముడు హిందూ పత్రికయందు చూచి "యంగు ఇండియా" పత్రికయందిట్లు వ్రాసియున్నాడు:—

ఈవార్త నిజమే యయినచో ఇదిచాల అక్రమము. ఖద్దరుద్యమమును కొనసాగనివ్వగూడదని ప్రభుత్వము వారభిప్రాయ మైనచో వీరన్నటికిని సిగ్గులేదు. భారత తంతుకార సంఘము కాంగ్రెసు సంబంధము వీడవలయునని వారభిప్రాయ మైనచో తంతుకార సంఘమట్టి ఏ కృత్యము చేసెన యొనర్చునయెడల నేను చింతించుచున్నాను. కాంగ్రెసునందు తంతుకార సంఘము నొక అంగముగా నున్నది. కాంగ్రెసు వారాదరించు వరకు తంతుకార సంఘము సంబంధము వీడజాలదు. ఇంత మాత్రముననే రాజకీయ సంఘముగా భావించుట పాడిగాదు. దీనివలన చాల అపరములు కలుగును. ఆత్మ గౌరవముగల వీ యుద్యోగైనను సహింప జాలడు. కావున ప్రతి ప్రభుత్వోద్యోగియును నిదర్శనముగా ఖద్దరు ధరించ వలయునని నేను కోరుచున్నాను. భారత తంతుకార సంఘమునకు రాజకీయములతో నెట్టి సంబంధమును లేదు.

పత్రికా నిర్వహణ శిక్షాంతరగతి

ఇండియను రివ్యూ సంపాదకులగు గా. జి. ఎ. నటేశను గారచే మద్రాసు ట్యుటోరియలు కళాశాలయందు జర్నలిజము క్లాసులు తెరువబడినవి.

న్యాయాధికారులు: ప్రమాణము

బర్మాలో న్యాయాధికారులు లంచములు తీసుకొను చున్నారనియు, నొకరు ప్రతిదినము ప్రమాణము గైకొన వలయుననియు, బర్మా శాసన సభవారు తీర్మానము గావించిరి. ప్రభుత్వ సభ్యులు తటస్థులై యుండిరి. అయినను తీర్మానము అధిక సంఖ్యాకులచే ఆమోదింపబడెను.

యూరోపియన్ మహంతు

సిమ్లా సమీపమునగల నొక ఆంజనేయ దేవాలయమునకు ఐరోపియనుడగు బాలానంద రాం (చార్లి డికన్సెట్) ను మహంతుగ నియమించిరి. ఈయన ప్రెంచి దేశీయుడు. బాల్యమునుండి సిమ్లాయందే యుండి విద్యాభ్యాసము చేయుచుండెను. చిన్నతనము నందే సంస్కృతము గడించెను. పిమ్మట ఈయన నొక సాధువద్ద హిందూ మతమును గూర్చి శిక్ష నొందెను. అందువలన ఈ మతముపై గాఢాభిమానము కలిగెను. ఐరోపియ సంబంధములు విడనాడెను. సుమారు పదివేల సంవత్సరములు ఒక పెట్టెలో కింద వసము జేసెను.

జెనీవా ఆయుధ సమావేశము

మాడు ప్రభుత్వములవారు అనగా జపాను, అమెరికా, ఇంగ్లండు, వేరువేరు సూచనలు గావించుచున్నారు. ప్రభుత్వములు, సైన్యములు, నౌకాబలము, గూర్చి ఇంతవరకే కొన్ని అభిప్రాయములను రాలేదు. ప్రెసిడెంటు వారు ఇతర జాతులవారు పెద్ద ప్రాయిజనులు నిర్ణయించి వారి ప్రతినిధుల నిర్ణయించుటకు అనుకూలముగా వచ్చినని చెప్పిరి.

నాగపూరు సత్యాగ్రహము

ధరూచా బాలంబటారు నాగపూరు సత్యాగ్రహ విషయమున గాంధీ మహాత్ముని అభిప్రాయము మార్పుండెనుచు ప్రకటన గావించి యున్నారు. ఆయుధములు ధరించుట మన హక్కు—యేగాక మనధర్మము కూడనవియు, ఇది దౌర్జన్యము, గాజాలదనియు సత్యాగ్రహ తత్వమునుగూర్చి ఎందరినో ప్రశ్నించగా వారీ సత్యాగ్రహము జరుపుట సమంజసమని సూచించిరనియు నివేదించి యున్నారు.

చీనాకు వైద్య సహాయము

ఇంతవరకు ఐరిశ రాష్ట్ర ప్రభుత్వమువారు చీనాకు పోవు వైద్య దళములకు పాసు పోర్టులు నివ్వలేదు. వారింకను విచారించుచునే యున్నారు. చీనాయందలి ప్రస్తుత పరిస్థితులు తెలిసికొని జవాబు చెప్పబడును అని ప్రభుత్వమువారు తెలిపిరి.

జవాహిర్లాల్ నెహ్రూ

వీరు ఆరోగ్యము పొందుటకై యూరోపు ఖండమునకు బోయి యుండిరి కదా! వీరిప్పుడు తిరిగి మాతృదేశమునకు వచ్చియున్నారు.

చీనా

చాంగ్సు చంగు హ్యాచంగును పట్టుకొంటిరనియు, సింగటాలో విప్లవకారులడంచ బడిరనియు, సూనో మీదికేగు చున్నారనియు ఉత్తర చీనా సేన మరల సింగోటా పట్టుకొనిరనియు పికింగు ప్రభుత్వమునకు తెలియ జేసెను.

కాంగ్రెసు సంఘ సమావేశము

వి. జె. పాట్నమగారి అభిప్రాయము.

అఖిల భారత కాంగ్రెసు సంఘ సమావేశము ఆవసరము లేదనుటకు వీలులేదు. కార్య సంఘము వారు సమావేశమై తీర్మానముల రద్దుచేయదలచినచో అ. భా. కాం. సంఘసభ జరుపవలసిన అవసరముండును. మరిలేని సమస్యలను మద్రాసు కాంగ్రెసు వంటు పరిష్కరింపవచ్చును.

పండిత మాలవ్యాగారికి సన్మానము

మూడువారముల విశ్రాంతి గైకొని పండితమాలవ్యా గారు కాశి జాతికి నాడు బొంబాయికి ప్రయాణమై వచ్చిరి. స్థానిక కాంగ్రెసు సంఘమువారొక సన్మానపత్రమును సమర్పించిరి. పండితుగారు హాలికి జవాబొసగుచు సాంఘిక విభేదములంతమొందిన గాని జాతిమాభివృద్ధి కాజాలదని చెప్పిరి.

నిరశస్త్రిస్టేటు ఉపాధ్యాయుడు చంపబడుట

జూలై నాల తేదీ ఉపాధ్యాయులను ఒహీగన్సు గారు హతమార్చిరి. వీరిచాల గాయములు తగిలినవి. హంతకుడు పారిపోయెను తప్పించుకొని పోయిరి.

ఖద్దరు ధరించుడు

[illegible] ఖద్దరు ధరించుచు మకన తెలుపుచు మాలవ్యాగారు ఆహా నగర వరుసను పర్యటించుచు ప్రతిభారతీయుడును ఖద్దరు కట్టవలయుననియు, దీనికై పట్టించు ప్రతిన కొని భావనములకే జెందునమియు, మహాత్ముడీవిషయమున చాల పట్టుదలగ యుండుమన్నారనియు, సత్యాగ్రహముగ సద్భావము గొందరికి యున్నను నమ్మకము కలిగినదని యున్నారనియు. భారతదేశము ఇతర దేశములకో జోక్యము చూపించిన అదియు లండనున్నాము, మనమునుము చాల స్వల్పమనియు, మనదేశము హిందూదేశము లోకమునకు యున్నదనియు చెప్పిన రాష్ట్రములు నేడ కాలమునుండే హిందూ దేశము నున్నదనియు, ఈ పుణ్యక్షేత్రము కాదని వారిచే ఈ పవిత్రము సర్వమ్ము లింపు చేసినదనియు, మనము పరిశ్రమ మద్దతుక సోమరులగుచు ఉండు మాది పాపమేమనియు, పాశ్చాత్యులతో పరిగణించి స్వాధీనపరచుకొన, పరిశ్రమల నుద్ధరించుటయును గావలయు ననియు, ప్రాంతవాసులను మానవనీయు మాపదవుననియు, ఖద్దరు అంతగా ధరించుచున్న ధరలు చాల తగ్గినవనియు, అందరును ఖద్దరును అగత్యముగా నూలు తీయవలయునని యమ కోరుచు యుపన్యాసము ముగించిరి.

గోలకొండ పత్రిక
ప్రభవ నామ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౧౪
బుధవారము

ఆరోగ్యము: వైద్యము

౧౩౩౮ ఫ॥ నిజాంరాష్ట్ర నివేదికలోని మూడు భాగముల గూర్చి ఇంతవఱకు విమర్శించి యున్నాము. ఇప్పుడు తదితర భాగములు నివేదించుటకు ప్రయత్నించెదము.

వైద్యసహాయము మేజరు మహమ్మదు అష్రఫ్ సా॥ ఎం. బి. బి. హెచ్. బి. తొమ్మిది నెలలీశాఖాధ్యక్షులుగ నుండిరి. పిమ్మట మేజరు బాబా మొయినొద్దీన్ సా॥ ఎం. డి. నియోజితులయిరి. ఈ రాష్ట్రమున మొత్తము ౧౪౮ ఆసుపత్రులు గలవు. ఇందుచికిత్సపొందినవారిసంఖ్య ౧౧౩౨౮౦ గత వత్సరముకన్న సంఖ్య హెచ్చుటకు కారణము ప్లేగు, మలేరియా వ్యాధులని సూచింపబడినది. నిత్యమువచ్చు రోగుల సంఖ్య తగ్గినది. శాఖవారిచే పరీక్షింపబడిన పదార్థములు ౧౬౧౬ వీనికి సంబంధించిన ౧౨౯ కేసులు విచారింపబడినవి. ఎక్సురేడి పార్టుమెంటునందు ౬౦౧ గురికి చికిత్సచేయబడెను. మొత్తము శాఖావ్యయము రూ॥ ౧౧౬౦౨౦౬ లు.

టీకాలు వీనిసంఖ్య ౧౧౦౭౦ ఈశాఖవారి కయిన వ్యయము రూ॥ ౮౬౭౫౪ లు.

ఆరోగ్యము నివేదికా సంవత్సరమున జనసంఖ్య స్వల్పముగ హెచ్చినది, మరణసంఖ్య తగ్గినది.

యూనాని వైద్యశాలలు రాజధాని యందుగు ౨౫ యూనాని, ఆయుర్వేద వైద్యశాలలు గలవు. వీనిలో చికిత్స పొందినవారి సంఖ్య ౧౩౨౧౮౭౬. వ్యయము రూ॥ ౧౪౧౨౩౫ లు.

ఉన్మత్త చికిత్సాశాల దీనిలో ౨౫౪ గురు ఉండిరి. ౩౬ గురికి బాగు చేయబడినది. చనిపోయిన వారును, వారి బంధువుల కప్పగించిన వారునుపోగ సంవత్సరాంతమునకు ౧౫౪ గురుండిరి. దీని కయిన వ్యయము రూ॥ ౨౭౭౫౩ లు.

ఆసుపత్రుల యందును, యూనానీ ఆయుర్వేద వైద్యశాలల యందును చికిత్సపొందిన వారిసంఖ్య బట్టిచూడ ప్రజలకు యూనానీ ఆయుర్వేద చికిత్సయందే ఎక్కువ అభిమానమున్నట్లు గాన్పించును. జిల్లాలయందుగల ఆసుపత్రులకు ప్రజలు పోవుటరుదు. ముఖ్యముగ శస్త్రచికిత్స గూర్చి యీ ఆసుపత్రులందుజేరి లాభము పొందుచున్నారు. కాన ప్రభుత్వమువారు ప్రతితాలూకాకొక ఆయుర్వేద, యూనానీ వైద్యశాల నిర్మించిన ప్రజలకు చాలమేలు చేసిన వారగుదురు. ఈ వైద్యశాలలకు వ్యయము కూడ స్వల్పమే; లాభమత్యధికము. ప్రజాదరణ మమితము. అట్టియెడ పై శాఖాధికారులకు మేమీ విషయము సూచించుట తప్పు కాజాలదు. ఇంతియ కాక జిల్లాల యందలి ఆసుపత్రుల యందు ఔషధములు లేవనియు, అందుచే ఎందఱో రోగులు మరలి పోయెదరనియు, వ్యాధులు ప్రబలియున్నపుడు వినవచ్చుచున్నది. ప్రజాక్షేమమే రాష్ట్రాభివృద్ధి గాన ఆదాయవ్యయ అంచనాయందు తగు మొత్తము నిర్ణయింప వలయునని సూచించుచున్నాము.

ఆరోగ్య సంరక్షణార్థము రాజధాని యందైనను, జిల్లాలయందైనను, తగు ఏర్పాట్లు లేవు. రాజధాని యందొక ఆరోగ్య శాఖాధికారి గలరు. వారు చేయుచున్న కార్యమేమిటో ప్రజలకు దెలియదు. బ్రిటిషు ఇండియా యందిట్టి అధికారులు ప్రతి రాష్ట్రమున నెందఱో గలరు. జాతరలు, ఉత్సవములు మొదలగునవి జరుగు ప్రదేశములకు పోయి వారు తినువస్తువు లమ్ముదుకాణములు పరిశీలింతురు. ఉపన్యాసములిచ్చి ప్రబోధము కలిగించుచుందురు. దీని వలన ప్రజలారోగ్య విషయముల గూర్చి తెలిసికొనుటయే గాక వ్యాపారులు చెడుపదార్థము లమ్మకుండ నగుచున్నది. వ్యాధులు ప్రబలుటలేవు. మన రాష్ట్రమున ఒకచోట యేదేని యొక యుత్సవము జరిగిన, అటుపిమ్మట ఆప్రదేశము నందేదో యొక వ్యాధి వ్యాపించును. రాజధాని యందుకూడ పారిశుద్ధ్యపు ఏర్పాట్లు చక్కగ లేనందున ప్రతి సంవత్సరము ప్లేగు, మలేరియా వ్యాపించుచున్నవి. మలేరియా నిర్మూలమునకేమైన ప్రయత్నింప బడినదా? ఇతర రాష్ట్రములందువలె నివారణోపాయముల గూర్చి కరపత్రములు ప్రకటించి ప్రజలకు అందజేయుచున్నవా? ఈ ప్రశ్నలకు 'లేదు' అనిజవాబు దొరుకును. చలికాలము సమీపించగనే హైద్రాబాదు నందు నివసించుప్రజలకు ప్లేగుభయము కలుగును. వారు భయపడునట్లు మృత్యువు కొందఱిని నోటవేసి కొనియే పోవును. వ్యాధులు వ్యాపించుటకుప్రజలఅశ్రద్ధకూడ తోడ్పడుచున్నది. కనుక బ్రిటిషు ఇండియాలో నవలంబించుచున్న పద్ధతులపై నిచట కూడ ఆరోగ్యశాఖయు, ఆరోగ్యాధికారులును నియమింపబడుట సముచితము.

డిల్లీభవనములు

నూతన డిల్లీయందు వేలకొలది ధనము వెచ్చించి ప్రభుత్వసభా భవనములు నిర్మింపబడినవి కదా! ఈభవనములు భారతశిల్పము ననుకరించి యుండుననియు, ఇట్టి శిల్పము నందు ప్రవీణులగు వారినే నియమించితిమని యు ప్రభుత్వమువారు ప్రకటించి యుండిరి. అయినను భవనముల నిర్మాణము పూర్తియయిన పిదప నాయకులు సందర్శించి నిజపరిస్థితులు దెలిసికొన గలిగిరి. ఒకానొక ప్రజానాయకుడు 'ధోబీఘాటు' అని నూతన డిల్లీకి నామమిడెను. ఇటీవల శిల్పకళా నిపుణులగు జేమ్సు కజన్సుగారీ భవనములు వీక్షించి తమ అభిప్రాయము నొసంగి యున్నారు. ఈ భవనములు చెఱశాలలవలె నున్నవట. ఇవి పాశ్చాత్య శిల్పమున కయినను, ప్రాచ్య శిల్పమున కయినను పోలియుండ లేదట. ప్రాతడిల్లీ యందున్న భవనములే సుందరముగ నున్నవట. ఈ భవనముల యందు శిల్పకళా నైపుణ్యమూ గానరాదు. ఇంకెనిరెండు పద్ధతులయినను మేలయినవని దలంచినను, అప్పుడే భవనములు చెడిపోవు చున్నట్లు వినంబడుచున్నది. ఇంతియకాక నిజేపద్ధతి ననుసరించి లండను నగరమున ఇండియా కార్యాలయమునకు భవనము తయారుచేయ బడుచున్నది. ప్రజాధనమెట్లు వృథావ్యయమగుచున్నదో తెలిసికొనుటకు వేరొక నిదర్శనము గావలయునా?

ఆంధ్రవిశ్వ విద్యాలయము

ఆంధ్రవిశ్వ విద్యాలయము స్థాపించి ఒక సంవత్సరము కావచ్చినను విశ్వవిద్యాలయము నందుండదగిన అన్నితరగతుల ఏర్పాట్లు యింకనుజరుగలేదు ఆంధ్రవిద్యార్థులుఆనర్సు కోర్సుకొరకు మద్రాసు విశ్వవిద్యాలయము నకే పోవలయును. ఇంతియ కాక ఇండియను సివిలుసర్వీసు పరీక్షకే విశ్వవిద్యాలయమునందుత్తీర్ణులయిన వారు చేర్చుకొన బడరని ఫోర్టుసేంటు జార్జిగజెటు వలన దెలియుచున్నది. భారత దేశమునందలి తదితర విశ్వవిద్యాలయముల విద్యార్థులకు ప్రవేశించుట కెట్టి యాటంకములు లేనప్పుడు ఆంధ్ర విశ్వవిద్యాలయమునకే యాటంకముకలిగించుటకు కారణమేమియో దెలియకున్నది. ఇట్టివిపరీత పరిస్థితులున్నచో విద్యార్థులకు ఆంధ్ర విశ్వవిద్యాలయము పట్లాదరణ మెట్లుకలుగును? విశ్వవిద్యాలయము వలన కలుగులాభము లెట్లు సమకూరగలవు? కనుక విశ్వవిద్యాలయాధికారులిట్టి అడ్డంకులు లేకుండునట్లు చేయవలయునని కోరుచున్నాము.

గ్రామసమాచారములు

సూర్యాపేట

(ఒక విలేఖరి)

కాలస్థితి

మృగశిరయందు వర్షములులేక కర్షకులకు వివిధ తులకు చాలకష్టములుకలిగెను. హైదరాబాదు ప్రాంతమున కుంభవర్షించి సజ్జలు అముదాలు వేయుటకు వీలుకలిగెను, ఇంతవఱకు పశువులకు మేతకు చాల యిబ్బందిగనున్నది రు ౧౪౦ కు మోపు గడ్డిదొరకుచున్నది. ఒకటి రెండు వారములలో పశువులకు పచ్చిమేత చిక్కగలదు.

ఈ గ్రామమున సర్కారువారిచే నిర్మింపబడిన కాలువలు ఆదివరకే మట్టితో నిండియున్నందున వర్షము పడినచో జల పడకులకైన నీరు ప్రవహించినది లోకల్ ఫండు సభ్యులు ముందయిన యీవిషయము శ్రద్ధ తీసుకోగలరని ప్రజలు కోరుచున్నారు.

ఈ గ్రామమునుండి కోసరబాదకు పోవుమార్గమున తాకుడుచెట్టుక్రింద నొకపాము నొకపాము మింగి పడియుండగా ఒక క్రైస్తవుడు దానిని జంపి గ్రామములోనికి తీసుకరాగా గ్రామమునుండు యుజమానులు తదితరులు చూచి సృష్టివైచిత్ర్యము ఇట్లున్నదని వారొకమునుండె ఒకపిల్లను మ్రింగినపడియున్న పాముతో బట్టి గుంజగా అ ౨ పాదములు కలిగిపోయినదని పాముపైకెక్కను మింగుచున్నది తొచుచున్నది అ ఆ పాదములు దిగా సుండెను

బాల్కొండ

(స్వకీయ విలేఖరి)

కాలస్థితి

వర్షకాల మారంభమైన నాటనుండి వర్షములు సాధారణముగ కురియుచున్నవి. ఈ గ్రామమందే గాక ఇతర ప్రాంతముల తటాకములలో నీరు సమృద్ధిగ నిండలేదు, కాని ఫసలుకు కావలసినంతగా వర్షములు కురియుచున్నవి. విత్తనములు విత్తుట సంపూర్తి యగునట్లు తెలియుచున్నది. పశువులకు మేత స్వల్పముగ నోటికి యందుట వలన ఆమృతము పోసినట్లు అగుచున్నది. వరి మొలకలు మూడునాలుగు అంగుళముల యెత్తుగుట వలన వర్షమునకై పైరులు నిరీక్షించు చున్నారు. ఈమధ్య ఒకవర్షము గొప్పగ కురిసినచో బాగుండును

మొహర్రం

ఈపండుగ ఎట్టి అటంకములు లేక పురజనుల ఐకమత్యముచే దశవాసరములు జయప్రదముగ గడచి నందులకు సంతోషించుచున్నాము

గణపత్యుత్సవము

ఈ గ్రామమందు శనివారము విజనసంఘము వారిచే ప్రతివత్సరము భాద్రపదమాస శుక్లచతుర్థియందే యుత్సవము జరుపబడుచున్నది ఇట్టిసందర్భమున యందు మేళములనుంచుట యాచారమైయున్నది కార్య నిర్వాహకులచే ప్రతివత్సరము సుమారు ౩౦౦ మూడువందల రూప్యములు ఖర్చుచేసి ద్విజాల కన్న దానమునకును మేళములకును వ్యయపరచుచున్నారు ఆహా! నేటిమట్టి అజ్ఞానాంధకారములో మునిగియుండెడి మన ఆంధ్ర సోదరులు ఇట్టి నిరర్థకమైన కార్యములు జేయుట శోచనీయము గతవత్సరము శ్రీయుత టి. కె భాగయ్యగారు విశ్వసించి ఇట్టి ఉత్సవముతో సహా ఒక గ్రంథాలయము స్థాపించుట ఉత్తమమని తెలిపిరి కాని సమాజసభ్యులందఱు పూర్వాచార పరాయణులగుట వలన శ్రీ భాగయ్యగారి వచనములు వీరలకు హాస్యాస్పదముగ నుండెను. ఇకనైన కార్య నిర్వాహకులు నేటినుండి శాస్త్రవిరుద్ధమైన కార్యములు మానుదురు గాక!

ఖమ్మంమెట్టు

(ఒకవిలేఖరి)

ఆషాఢ శు॥ ౧౦ మా పురమునగల శ్రీ లక్ష్మీనారసింహస్వామి దేవాలయములో శ్రీమాన్ బాలకవి బూరుగడ్డ కందాళ వేంకటరామానుజాచార్యులుగారిచే "అష్టావధానము" జయప్రదముగా జరుపబడెను. వీరికవితాధోరణి సభ్యులను ఆనందవార్ధి నోలలాడించెను. వ్యస్తాక్షరి, నిషిద్ధాక్షరి మున్నగు అష్టావధాన కార్యక్రమము చక్కగా నెరవేర్చబడెను శ్రీమాన్ ఆచార్యులుగారు ప్రౌఢవ్యాకరణ్యాశ్రిత పద్యములచదువు తమకిదియే ప్రథమ అష్టావధాన రచనయని నుడివిరి శ్రీమాన్ ద. కి. శేషనాచార్యులు, ఆంధ్రవాఙ్మయ మహోదధి, విద్యాభూషణ బిరుదాంకితులగు బ్ర. శ్రీ హరిబాపయ్య శర్మగార్లచేతను కొందఱు విద్యార్థులచేతను సభ నలంకరింపబడియుండెను సర్వాంతర్యామియగు శ్రీమన్నారాయణుడు అవధానిగారికి ఆయురారోగ్య ఐశ్వర్యముల నిచ్చుచు మున్ముందు పెక్కు అవధానములందు తోడ్పడుగాక!

అపూర్వ శబ్దార్థకల్పద్రుమము

దేవుడు—మనుష్యులకు సంకటములు గలిగినట్లయిన గొఱ్ఱెలను, కోళ్లను మున్నగు పోతులను దినువాడు.

పాఠశాల—విద్యార్థులలో నున్న పోతులెవరో, పరిశోధింపబడు దొడ్డి.

హోటలు—హిందుస్థానమందు దొరలు విలాసార్థమై తిరుగుటకు కేర్పడిన హోటులు. విదేశములందు వ్యాపారార్థమై వృద్ధిచేయబడిన ట్టివి.

జన్మవాది—ప్రతివాని పుట్టు పూర్వోత్తరము శోధించువాడు

పంక్చువాలిటీ (Punctuality) ఈ దేశములో దొరకని సరుకు.

గ్రంథాలయములు—వార్తాపత్రికలు తినుటకైన స్థలములు.

ఆటలు (Games)—సోమరి పోతులకు ప్రోత్సాహకరమైన సాధనములు

రాజకీయతంత్రము—గొప్పవారు మాట్లాడు రుచికరములును సబద్ధములునును, నమ్మకముతో మోసగించు చర్యలకును మరుగు పేరు.

పండుగలు—రుచి పదార్థములు చేసి యజ్ఞమగు వఱకు భుజించుట కేర్పడిన దివసములు.

ఉపవాసము—అసాధారణ (గొప్పమూలి) భోజనము.

గొప్పతనము—అహంభావము యొక్క చిన్నతమ్ముడు.

ఉద్యోగము—లంచములతిని ప్రజలను గష్టపెట్టువారి యుద్యమము.

(అభినవ సావిత్రి)

స్థానిక వృత్తాంతములు

అభయార్థి నంజుండప్పగారు

హిందూపుర నివాసులును, ఆడంబర రహితమగు సరళజీవనము, శుద్ధవర్తనము, సర్వభూత దయాపరత్వము, మున్నగు సత్తమ లక్షణములు గలవారు నగు శ్రీ అభయార్థి నంజుండప్పగారు హైదరాబాదులోని జీవరక్షాజ్ఞాన ప్రచారక మండలియందు, సుమారు ౧౦ సంవత్సరములనుండి ఉపదేశకులుగా పని చేయుచుండిరి వీరి హితోపదేశము అనేకులను మద్యమాంస స్వీకారమునుండి తొలగించి, శుద్ధశాకాహారులను గావించినది. వీరి వాగమృత ధార ఎట్టికఠిన హృదయులనైనను కరగింపజాలును. నోరులేని పశువుల ఎడ జరుగు అన్యాయమును కన్నులయెదుట ప్రత్యక్షముగా గోచరమగునట్లు చేసి, క్రూరత్వమునుండి విముఖులనుగా జేయు సామర్థ్యము వీరికిగలదు. స్వార్థరహితమైన వీరి నిష్కామసేవ, మండలి కెంతయో వన్నె దెచ్చినది. వీరు ఆంధ్ర, ఆంగ్లేయ, కర్నాట, హిందీ భాషలయందు జనసామాన్యమునకు బోధపడునట్లు ఉపన్యసింపగలరు. శరీరాయాసమునకు సరకు గొనక బాలాపుత్రాదుల క్షేమమునకు సౌఖ్యమునకు లక్ష్యపెట్టక వీరుమండలికి జేసిన సేవాఫలితమును గ్రంథస్థమొనర్చుట సాధ్యముగాదు. ఇట్టివారి సేవ మండలి కార్యదర్శిగారికి యిష్టముగా నుండుటచే గాబోలు అభయార్థి గారు తమ స్వస్థానమగు హిందూపురమునకు మండలి పనిని వదలుకొని వెళ్లిరని తెలియుచున్నది. ఇట్టి యోగ్యతగల ఉపదేశకులు దొరకుట దుర్లభము.

రెడ్డిహాస్టలునకు విరాళములు

అలంపూరు తాలూకాకు చేరిన పుల్లూరు గ్రామము పటేలుగారగు శ్రీయుత చిల్లా గిర్దారెడ్డిగారు ౨౦౦ (రెండు వందలు) కల్దారు రూపాయీలు తమ చందాగా మనియార్డరు ద్వారా పంపి చాల సాయపడియున్నారు విద్యార్థులకు సాయపడునట్లు వాగ్దానము చేసియుండిరి వీరిప్రకృతోపకారమునకు హాస్టలు కమిటీవారు చాలకృతజ్ఞులగుచు వారిజేరిన మాదిరిగా సాయభూతులుగ గలరని వేడుచున్నారు.

ఇట్లు హాస్టలు కార్యదర్శి

సంఘ సంస్థాపనము

9 జూలై 1927 శనివారము [illegible] మరణించెను. ఈయన [illegible] వాసులును, తొటబలిజ (మున్నూరు కాపు) సంఘస్థాపకులు మరి ప్రతాప అంజయ్యగారి [illegible]

ఈ సంఘమువారలో ఈయన [illegible] ప్రకారము [illegible] నిచ్చిన [illegible] పద్ధతులకు [illegible] సంఘ సంస్కార [illegible] యొక్క [illegible] సంఘ [illegible] నది.

వీరల [illegible] పట్టుదల [illegible] గా నుండును గాక!

[illegible] సంఘ సంస్థా [illegible]

చేజిక్కుట

నగరంచెరశాలలో నుండి పారిపోయినట్టి యిద్దరు బందీలు పోలీసువారిచే పట్టుకొనబడిరి.

హత్యకు కారణము

గతగురువారము నాడు జరిగినట్టి హత్యకు కొంతకుడగు పాలమునడుగగా మోతీలాలు ఇన్లాగు మరియము, మతోద్ధారకులను దూషించుటచే ఆగ్రహ పరవశుడైనట్లొనర్చితినని నుడివెనట.

మొహర్రం పండుగ

గత ఆదివారమునాడు నాలు సాహెబు అలం రాత్రి ౧౦ గంటలకు వెడలి షత్రఘట్టి చారుమినారుగుండా పంచమహెల్లాకు చేరెను. శ్రీనిజాం ప్రభువుగారచట కూర్చొని యుండిరి అటనుండి మహారాజా బహాదురు దేవుడీ మార్గముగ గమ్యస్థానము చేరెను. మహారాజా బహాదురుగారి దేవిడీయందు యూరోపియను యుద్యోగీయులును ఇతర అధికారులును కూర్చొని వీక్షించుచుండిరి. రోడ్డుపైన జనులు కిక్కిరిసి యుండిరి.

ఆదివారము ౧౦ గంటలకు ప్రభువుగారు సాలార్ జంగ్ దేవుడీయందు హాజత్ ఆబ్బాసు అలం చూచుటకు విచ్చేసిరి. సాయంత్రము బీబీఅలం చూచిరి. ఈ అలం రాత్రి ౧ గంటలకు బయలుదేరెను చార్మినారు, పురాన హవేలీ గుండా దబీరుపూరాకు చేరెను. ఇచట జనులు యెప్పటివలె చాల గుమిగూడి యుండిరి. సర్దారు మహాలు సమీపమునగల బంగళాపైకప్పు పడిపోవుటచే ఆదటకూర్చుండి చూచుచున్న వారిలో ఇద్దరు మరణించిరి. ఒకనికి తీవ్రమగు గాయములు తగిలినవి

సికిందాబాదు నందలి కర్బలా మైదానమునందు యెప్పటి వలెనే జనులు గుమిగూడియుండిరి. నిజాం ప్రభువుగారు గూడ అచటికి విచ్చేసి యుండిరి.

హిందూ అనాధ శరణాలయము

ఆదివారమునాడు న్యాయమూర్తులగు గిరిరావుగారు ఈసంస్థను దర్శించి నెలకు రు ౫౦ చందాగా నిచ్చుటకు వాగ్దానముచేసిరి.

శ్రీవాత్సాద వైష్ణవ మహాజనసభ

ఇటీవరలో గోలకొండ పత్రిక ౧౫ సంచికలో శ్రీవాత్సాద వైష్ణవ మహాజనసభ యను విషయమునందు, శ్రావణ శు॥ ౧ సోమవారమునకు మారుగా దశమి అని ముద్రింపబడియున్నది పాఠక మహాశయులు మన్నింతురుగాక. మరియు శ్రావణ శు॥ ౧ సోమవారము శుక్రవారమునకు [illegible] పగలు ౧ గంటలకు, ముశీరాబాద శ్రీరామమందిరమున జరుగబోవు మైసభకు విచ్చేయ వేడుచున్న కారణము

శ్రీమాన్ [illegible] పట్నం [illegible] గారిని అధ్యక్షులుగా నియమింపబడియుండి [illegible] లక్షించుచున్నారు

[illegible] శేర్పడును, [illegible] తొప్పులును, మరియు [illegible] చేరియుండు విధులును, కార్యక్రమములు, [illegible] కార్యదర్శిత్వమునకు తగు విద్యాధికులను [illegible] నామములు యుక్తము [illegible] తో సంఘార్థి మానులు తమ యొక్క ప్రాయములను, ఈ ఆషాఢ బ॥ ౧౦ కి లోగా సంఘ కార్యాలయమునకు తెలిపి తమ స్వమతాభిమానమును నెరవేర్చుదురని నమ్ముచున్నాము.

కొందరు సంఘ సేవాభిలాషులు, సభ సమాజేరిచరము [illegible] మేము సమయము నిమ్మని కోరుచున్నారు ఇట్టి మహాశయులకెల్లగుకు ఈక్రింది ఆశయములలో [౧] సంఘభావము. [౨] స్వమత సేవ [౩] శ్రీవాత్సాద మతోత్కృష్టి [౪] ధనాభివృద్ధియగు గౌరవ జీవనప్రాప్తి [౫] పరుల [illegible] అభిలాషవే తనకు కలుగులాభములు. నెరవేర [illegible] మును వ్రాసి. సంఘ కార్యాలయమునకు, ఈ ఆషాఢ బ॥ ౧౦ మితిలోగా అందినయెడల, కార్యాలయమువారిచే నదియంగీకృతమయి వారలకుపన్యసించుటకు వీలు కలిగింపబడును

ఇట్లు సంఘకార్యదర్శి

కార్యాలయము (౯౦౭౬) ములకపేట

బాలభారతీ నాటక సమాజము

ఈ కంపెనీవారు సోమవారము రాత్రి బ్రాంచి యేటునగల బాల సరస్వతీ ఆంధ్ర భాషానిలయ సహాయార్థము "ద్రౌపదీ వస్త్రాపహరణము" నాటక మొనర్చిరి. వచ్చిన ప్రముఖులలో పేర్కొనదగినవారు మహారాజా బహాదురు రాయిమున్నలాల్, కొత్వాలు వెంకటరామారెడ్డి గారు, పింగలి వెంకటరామారెడ్డిగారు దేశముఖు, ఆరావముదు అయ్యంగారు, రంగధామ నాయుడుగారు. నాటకము ౯—౩౦ కు ఆరంభమయ్యెను. వర్షము పెరుగుచుండుటచే వచ్చువారికి కొంత ఆటంకము కలిగెను. కొందరు టికెట్లు తీసుకొనిన వారుకూడ రాజాలకపోయిరి. ప్రతి పాత్రధారియు తమసమాజ నాట్యగానకౌశల్యముచే ప్రదర్శనమునకు వన్నెదెచ్చిరి. నిలయకార్యదర్శిగారు సమాజమువారికి అభినందన పత్రము సమర్పించిరి మహారాజా బహాదరు, కొత్వాలుగారు పుష్పమాలా లంకృతులు చేయుబడిరి. శ్రీమాన్ ఆరావముదు అయ్యంగారు హార్మోనియం వాయించువారికి స్వర్ణపతకము నిచ్చిరి పింగలి వెంకటరామారెడ్డిగారు ఆంధ్రయువజన సంఘమువారు తయారుచేయించిన స్వర్ణపతకము రాజహంస బిరుదాంకితులగు సంజీవ రావుగారికి నొసంగిరి అనంతరము ఆరావముదు అయ్యంగారు మహారాజా బహాదురుగారి పతకము రంగస్వామి బిరుదాంకితులగు గుర్జాడ నాయుడుగారికొసంగుచు ఇంగ్లీషునందు భీమసేనుని ప్రతిజ్ఞ సంస్కృతశ్లోకములు ఉదహరించి భీమసేన పాత్రధారిని ప్రశంసించిరి సుమారు ౨—౩౦ సమయమున ప్రదర్శనము ముగిసినది. నిలయమునకు సుమారు రెండు వందల రూపాయిలే వొదికినట్లు తెలియుచున్నది.

నిజాం ప్రభువుగారు

నిన్న సాయంత్రము ఘనతవహించిన శ్రీ నిజాం ప్రభువుగారు నగరములోనికి విచ్చేసిరి.

సహకార సంఘము

ప్రభుత్వ ముద్రాక్షరశాలయందలి ఉద్యోగుల సహాయార్థము ధాన్య సహకార సంఘము స్థాపించుట కర్మాట్లు జరిగినవి.

అఫ్జలుల్ ముల్కు సతి శవము

సుమారు నెల దినములక్రిందట అఫ్జలుల్ ముల్కు బహాదురు సతి వెలగియుండెను కొలధర్మ మొందినవారి ఆదరణకివి పెంచినదే, వారి శవము ఒక పెట్టెయందుంచి గత శనివారము నాడిచటికి తీసుకరాబడినవి.

జూడిషల్ పరీక్ష

౧౩౩౭ ఫ. లో కృతార్థులయినవారికి న్యాయవాదివృత్తి చేయుటకు సనదు యివ్వబడునని వినుచున్నాము.

ప్రభుత్వ కార్యాలయములు

మొహర్రం సెలవులపిదప నేడు అన్ని ప్రభుత్వ కార్యాలయములు తెరువబడినవి.

పుస్తక పరీక్షణ

సం॥ రత్న రాధమ్మ. గ్రంధకర్త శ్రీమతి వరలక్ష్మి. ప్రకాశకులు యన్ శ్యామరావుగారు మార్కెట్టువీధి, సికింద్రాబాదు. వెల ౩ అణాలు.

ఈ చిన్న పుస్తకము దక్షిణ మానవ సేవా సమితి పక్షమున ప్రకటింపబడినది. ఇది నిక్కమైన ఘటనలు గల చరిత్రము. దీనిని చక్కని సాంఘిక నవలగా పెంచి వ్రాసిన చాల బాగుండెడిది. కథాసారాంశ మేమనగా ఒక కోమటి విధవ భోగముది పిల్లలు లేనిదై యుండుటచే నొక బీదరాలి చిన్న దనముచే నొప్పించి యామె యొక్క కూతురును దనకు సాకుకొనుటకు అనగా దన వృత్తి నవలంబించు మానా యనుపురు కొనెను. ఈ పిల్లపేరు రాధమ్మ. తన రూపము తన శత్రువయ్యెను. వేశ్య యింట నుండవలసి వచ్చినను రాధమ్మ చదివినదియు, గుణవతి యునై యుండెను. తల్లి యామెను పడుపు వృత్తికి ఎంత ప్రోత్సాహము చేసినను విఫలమయ్యెను. ఒకనాడు ఉత్తరదేశము నుండి తీర్థయాత్రకై సికింద్రాబాదునకు వచ్చిన యొక అయ్యగారు ఈమెను మోహగించి తానామెను యావజ్జీవము భార్యగా జూచుకొందుననిచెప్పి యట్లామెతో కొంతకాలము గడిపి పదప స్వదేశమునుండి తన నిజభార్యను పిలిచికొని ప్రయాణము పోయి యున్నప్పుడు విడిచెను. రాధమ్మ యీ యదృష్టమునకు మోసగింపబడినదై దిక్కులేనిదయ్యెను. తల్లి మరల యామెను వేశ్యావృత్తులు పాలను పెట్టదొడగెను. రాధమ్మకు జీవనమే భారమయ్యెను. ఒకనాడు రాత్రియందు బావిలోపడి మరణించెను.

ఇది కథాసారము. దీనినే విపులముగా నితర విషయములతో జేర్చి గ్రంథకర్త గారు వ్రాసియున్నారు. ఈ గ్రంథము కల్పితము కానిదగుటచే, ఈ రాధమ్మ జీవితమును జూచి యెందరెట్లు హింసపు లంపు దురాచారములకు లోనై నాశన మగుచున్నారో యూహింపవగును. ఉత్తర హిందూస్థానములో స్త్రీలను యువతులు మోసగించి స్థలాంతరములకెత్తుకొనిపోయి మోసముచేసెనో బలిమినో వారిని వేశ్యావృత్తిలోనికి దింపుచున్నారని మనము పత్రికలలో సాధారణము చూచుచున్నాము. ఈ వనితలు ప్రాయకముగా హింసపులు. దీనివలన సంఘమందు దురాచారములు, దౌర్బల్యములు, అనమిపాల సాంపత్యములు, మున్నగునవి బాగుగా సాగుకొనుచుని విశదమగును. సికింద్రాబాదు మానవ సేవా సమితివారు చేయుచున్న సంస్కార కార్యములు చాల ఫలవంతములుగా నున్నవి. ఇట్టివి చేయు సంఘము లాంధ్ర దేశమున నరు... వీరి యీ కార్యమునకు జయమగు గాక!

ఈ గ్రంథమును విద్యావంతులును, సంఘ సంస్కర్తలును అవశ్యముగా చదువవలయును

సం॥ రత్న సావిత్రీ నాటకము, గ్రంథకర్త శ్రీ ... శాస్త్రిగారు ... ప్రకాశకులు ... ఇనాయతుల్లా బజారు,

శరీర వ్యాయామము

మూలవ్యాయామ యుపన్యాసము

శరీర వ్యాయామకాలయందు నాకొనరగాను మెందు. ప్రాచీన కాలమున మనవారు దీని ప్రాముఖ్యతను బాగుగా గ్రహించి యుండిరి. శ్రీకృష్ణ బలరాములు శరీర వ్యాయామము నభ్యసించిరి. పాండవులును కౌరవులును కృపాచార్య ద్రోణాచార్యుల కడ శరీర వ్యాయామము నభ్యసించిరి. భీమ దుర్యోధనులు ప్రతి దినమును గదా కాలము నలుపుచు నుండిరి. భీమ జరాసంధులు ఇరువదియెనిమిది దినములు మల్ల యుద్ధమొనరించిరి. భీమసేనమూర్తి జరాసంధుని వధించి అతనిచే బాధింపబడిన రాజులు మున్నగువారి కందరికిని స్వేచ్ఛ నొసంగెను. దేశీయులలో మిక్కిలి హెచ్చుమందికి శరీరవ్యాయామమును విడిచివేసిరి. అందు వలననే మనజాతి క్షీణించుటకు కారణ మేర్పడినది.

ఇరువదియైదేండ్లు వచ్చువరకు నైష్ఠిక బ్రహ్మచర్యము నవలంబింపవలెనని మనపెద్దలు విధించిరి. అటుల బ్రహ్మచర్య నిరతులై విద్యాభ్యాస మొనరింపవలసి యుండెను. వేదము విద్య (యువకుల) దీనిని గోల్పోయిరి. ఈ బ్రహ్మచర్యమున శక్తియైనది మరొకటియును లేదు. పూర్వకాలమున బాలురను చిన్నతనమునందే గురుకులములకు పంపుచుండిరి. వారచట ఇరువదియేండ్ల వరకును గురుశుశ్రూష మొనరించుచు బ్రహ్మచర్య మొనరించుచు సకల విద్యలు నభ్యసించి శక్తిని బాహుబలమునుగూడ గడించు చుండిరి. మహారాజుల పుత్రులును నిరుపేదలగువారి తనయులును గూడ గురుకులములలో సమాన భావముతో విద్య నభ్యసించు చుండిరి. గురుకులముల కధిపతులగువారు సర్వసంగ పరిత్యాగులగు దీన బ్రాహ్మణులే. గురుకులము లలో సుఖపడుట కవకాశము లేదు. సకల విధములగు కష్టముల ననుభవించుటనే ఆనాటి విద్యార్థులు నేర్చుకొనవలసి యుండెను.

గురుకులములలో భోగములన్నియును బహిష్కరింపబడుచుండెను. ఒకసారి అర్జునుడు మరియొకని నోడించినప్పుడు నిష్ఠ బ్రహ్మచర్య వ్రతమును బాగుగా ననుష్ఠించినవాడు కావుననె నన్నోడింప గలిగితివని అతడ

సికింద్రాబాదు శేక్ ఫ్రెండ్స్ అండుకో బెజవాడ. వెల ౧ రూపాయి.

ఈ నాటకము భారత కథా భాగము ననుసరించి వ్రాయబడినది. పతివ్రతా శిరోమణుల గాథ లన్నిటిలో సావిత్రీకథ చాల గంభీరమైనది. అట్టి యీకథను సర్వజనాహ్లాదకరముగు రీతుల ... శాస్త్రిగారు రచించి యున్నారు. పాత్రములు నవ్యములు. శైలి మధురమును సంస్కృత పదలాలిత్యముచే నిండినది యునై యున్నది. సావిత్రీ వివాహానంతరమామెకు భర్తృ వియోగముతో వియోగమును ప్రదర్శించు భాగము ... లలోని ... కరుణరసము ... కథ ... వినిపించ ... ... యున్నది

నెను. బ్రహ్మచర్యమునెంత బాగుగా నొనరించిన నంత బాగుగా నట్టి బాహుబల ప్రదర్శనములును జరుపవీలగును. యోగ ప్రాణాయామమును నడిపిన యొకభాగము. ప్రాణాయామమునకును శరీర వ్యాయామమునకును చాల సంబంధ మున్నది. మరల బ్రహ్మచర్యమును ప్రాణాయామమును కలిపి వ్యాయామమును మనము ఆచరణలోనికి తేవలెను. శరీర పరిశ్రమ ప్రాణాయామము నడిపి ప్రకాశవంతులై యున్నగు వానివలన మంచి దేహదార్ఢ్యము కలుగును. ప్రతి దినమును ఉదయమునను సాయంకాలమును తప్పకుండ నొటుల సంధ్యావందన మొనరించు వానివలెనే శరీర వ్యాయామమును స్త్రీలును పురుషులును గూడ నొనరింప వలెను.

బాలురకును, బాలికలకును గూడ విధిగా శరీర పరిశ్రమ ప్రతి దినమును నియమింప వలెను. స్త్రీలు గూడ దార్ఢ్యమును కలిగి యుండవలెను. వారికి పుట్టెడు బిడ్డలు ఆరోగ్యవంతులు కాగలరు. సీతా మహాదేవి తన తండ్రి దగ్గరనున్న శివుని విల్లును ప్రక్కకు నెత్తగలిగెను. జనుద్రథుడు ద్రౌపదిని పట్టుకొనిపోవుచుండగా యామె యొక్క త్రోపు త్రోయుగా వాడు క్రిందబడెను. యుద్ధరంగమున దశరథ మహారాజు రథచక్రము తొలగిన కైకేయి యెత్తగలిగెను. ప్రాచీన కాలమున మన స్త్రీలు చాల దార్ఢ్యమును కలిగి యుండెడివారు. ఇప్పుడుగూడ పాశ్చాత్య దేశములలో స్త్రీలు చాల దార్ఢ్యవంతులుగానే యున్నారు. అతిబాల్య వివాహముల వలననే మనకీ దుర్గతి పట్టినది. ఇట్టి దుస్థితిని రూపుమాపుట లేదని వినుటకు నేను చాల చింతించు చున్నాను.

౨౫ ఏండ్లు నిండని గాని బాలురకును ౧౬ ఏండ్లు నిండినగాని బాలికలకును వివాహము చేయకూడదు. ఉత్తమమగు కాలము ౧౬ ఏండ్లు. మధ్యమము ౧౪ ఏండ్లు. అధమము ౧౨ ఏండ్లు. అంతకు తక్కువలో వివాహము చేయుట శాస్త్ర విరుద్ధముగా నేనెంచుట తప్పుట లేదు. నేను శాస్త్రము గుణ్యముగానే నడుచుకొనగోరుదును. కావున ౧౬ ఏండ్లు నిండినగాని బాలికలకు వివాహము చేయకూడదు.

ఆంగ్లేయుల బాలికలెట్లుల గుఱ్ఱపు సవారీ చేయుదురో మన బాలికలు గూడ నట్లుల చేయగలిగి యుండవలెను. ప్రాచీన కాలమున మన స్త్రీలు గుఱ్ఱముల నెక్కుచుండిరి. యుద్ధములు చేయుచుండిరి. సుభద్ర అర్జునునకు సారథ్య మొనరించెను. సత్యభామ నరకాసురునితో యుద్ధము చేసెను. రాజపుత్రస్థానమున నేవాళ్ళనమున నాడీమణులెట్టి ప్రతాపమును చెక్కుసాహసములు చూపుచుండిరి. మహారాష్ట్రమున నిప్పుడు పెక్కు నిదర్శనములు కలవు. కావున మరల మనము మన బాలికల నటుల తయారు చేయవలెను. పాఠశాలలలో నున్నయాయిప్పులోను గూడ బాలికలు శరీర వ్యాయామమును చేయుటకు సౌకర్యములను విధ్యుక్తముగా నేర్పరచవలెను.

(అసంపూర్ణం)

జ్యోతిషము.

జాతకఫలములు.

అనుభవముమీద మీకే తెలియగలదు.

యోగ్యతా పత్రము.

యస్: వ్యాసారావుగారు, నంద్యాల

బ్రహ్మశ్రీ పరిపూర్ణ సిద్ధాంత జ్యోతిష్కులును గురువర ప్రసాదరూపులును అగు పండితశర్మ గారి దివ్యసన్నిధికి వ్యాసారావు శిరసాష్టాంగ నమస్కారములు.

మహాశయా! తాము ఈ దినసి వందన్నిగహము నుంచి వ్రాయించి పంపిన జాతకఫలములు అందు గల సంగతులను సరిగ జరుగుచున్నందుకు ఈ యల్పుని సంతోషమునకు మేరలేదు. అగతా నాగతరహస్యము అను కాలిమ్మనేయు తమవంటి మహా పురుషుల దివ్యసందర్శనము గావించి నామనస్సంతోషముదీర ఎప్పుడు ముచ్చటింతునాయని నామనస్సు తొందరబడుచున్నది. ఇప్పుడు తమ సన్నిధానమునకు ముఖ్యముగా పంపుకొనినది ఏమనగా నేనొక గొప్ప కార్యము చేయబూని యీ దేశము వదలి వెళ్లయున్నాను ఆకార్యము నాకు సఫలమగునా? ఆలోచించి వి, పి గా వ్రాసిపంప గోరుతాను. ఇందుకు నాను నేను ఈ కార్యము దలచుకొన్న వేళ సరిగ 23—3—1919 తేది ఉదయము 8 గంటలు నిమి సంఖ్య 6 కనుక తమరు ఆలోచించి వ్రాసి తిరిగి టపాలో పంపవేడెదను. పూర్ణజాతకం కూడా వ్రాసి త్వరలో పంపవేడెదను.

23—2—1927 (Sd.) యస్. వ్యాసారావు, మర్చెంటు,
నంద్యాల

రుసుముల వివరములు.

(1) ఒక సంవత్సరమునకు విదశా ఫలములను జీవితకాలములో వచ్చు ముఖ్యాంశములను ఆయుః పరిమితియు, వ్యాపారాదుల వృద్ధిక్షయములు లాభ నష్టములు వ్రాయుటకు రు. 5 0 0
(2) జాతకములేని వారికి సాంఖ్య శాస్త్రప్రకారము ఒక సంవత్సరమునకు జాతకము వ్రాయుటకు. 5 0 0
(3) ఒక మహాదశకు అంతరదశా ఫలములుగా వ్రాయుటకు 20 0 0
(4) ఒక మహాదశకు విదశా ఫలములు విపులముగా వ్రాయుటకు 35 0 0
(5) పూర్ణా జాతకమునకు సమయములు అవస్థలు మొదలగునవి కట్టి అంతరదశా ఫలము వ్రాయుటకు 50 0 0
(6) సంపూర్ణ జాతకమునకు గ్రహస్ఫుటలు షోడశ వర్గులు సమయములు అవస్థలు మొదలగునవి కట్టి విదశా ఫలములు వ్రాయుటకు 225 0 0
(7) సంపూర్ణ జాతకమునకు గ్రహస్ఫుటములు షోడశ వర్గులు సమయములు అవస్థలు మొదలగునవి కట్టి మాస ఫలములు వ్రాయుటకు 500 0 0

సంవత్సరము మాసము దినము జన్మ ఘడియలు పుట్టిన స్థలము తెలియజేయవలెను:
పై ఉదహరించిన పైకం కంపెని రూపాయిలు.

పండిత జ్యోతిషి ఐ. వి. ఆర్ శర్మ,
దైవజ్ఞులు
3272 స్టేషను వీధి, సికింద్రాబాదు.

డీషేన్ గారి గృహౌషధశాల

DeChane's
LITTLE HOME DISPENSARY
of "electrified" medicines for
101 diseases.
100 to 400 doses.
Cost Rs. 1-8-0 Only.
Excellent for Fevers, Stomach
troubles, Consumption, Piles,
Liver complaints, Coughs,
Children's ailments
&c., &c., &c.
Manufacturers
J. & J. DeChane, (INDIA)
Agents for N. D. &c
P. P. RAJ & CO.,
14, Nampalli Station Road,
HYDERABAD (DECCAN).

ఇవి విద్యుచ్ఛక్తిచే తయారు చేయబడిన ౧౦౧ ఔషధములు గలవు. వీనివలన ఒక ఔషధశాలచే కలుగు లాభము పొంద వచ్చును. వీనిని అవసరమును బట్టి మిశ్రమము చేసియో, ఒకటిగనో ఉపయోగించిన ఏ వ్యాధి అయినను కొన్ని మోతాదులవలననే తప్పక గుణము. చాల మట్టుకు ఒక మోతాదు వలనే గుణము కలుగును. మామూలుగ రోములకు ఒకటి రెండు మోతాదులు సరిపోవును. ఇట్టి ఔషధము ప్రతివాని జీవితావసరములలో నొకటి గాదగియున్నది. కనుక ఒక పాకెటు కొని మీ యింటి యందుంచుము. వెల రు ౧—౮—౦ మాత్రమే. జిల్లాలయందు ఏజెంట్లు కావలెను.

పి. పి. రాజ్ అండు కో.
నెం, ౧౪ స్టేషను రోడు, నాంపల్లి హైదరాబాదు (దక్కన్)

హైదరాబాదు

బజారు ధరలు.

కోడూరపు లక్ష్మీనరసయ్యగారు.
వర్తకులు ఉస్మానుగంజు హైదరాబాదు.

ధరలన్నియు హాలీలు.
పల్లా ౧౨౦ సేర్ల తూకం
సేరు ౮౦ తులములు.

(ఆషాఢ శుద్ధ ౧౩) ధరలు.

పెద్దకందిపప్పు	రు॥ ౩౦ ౦ ౦
చిన్నకందిపప్పు కొత్తవి	౨౯ ౭ ౦
నాసకరాంబియ్యము	౨౪—౨౭ వరకు
కోశపినోడిబియ్యము	౨౯, ౩౦ ,,
యిలాయితి పలుకు చిన్నవి	౯౭ ౦ ౦
జేకుసన్న బియ్యము	౨౪—౨౭ వరకు
గవుడబియ్యము	౨౩—౨౬ ,,
పకోడిబియ్యము	౮౫—౯౦ ,,
అరుకోటుబియ్యము	౨౪—౨౯ ,,
రామసాగరాలు పాతవి	౨౫ ౨౬ ,,
సన్నమిరిచి	౭౦ ౦ ౦
లంకపప్పు	౧౪ ౧౨ ౦
మినుములు	౧౬ ౭ ౦
శనగలు కొత్తవి పరదేశి ౨౦	౧౯ ౮ ౦
లంకలు	౧౫ ౧౪ ౦
యరకగోధుములు కొత్తవిదేశి	౨౫ ౧౨ ౦
శరబతిగోధుములు	౨౩ ౭ ౦
బన్సీగోధుములు	౨౬ ౧౨ ౦
మక్కాగోధుములు	౨౮ ౦ ౦
జలాలియాగోధుములు	౨౬ ౭ ౦
పచ్చజొన్నలు	౧౩ ౦ ౦
ఉల్లిగడ్డ	౭౯ వరకు
నువ్వులు తెల్లవి	౩౪ ౦ ౦
పెసలు పచ్చవి	౨౧ ౦ ౦
గడినువ్వులు	౨౭—౭, ౨౯ ,,
తెల్లవులువలు	౦ ౦ ౦
నల్లవులువలు	౧౮ ౦ ౦
పసుపు	౨౨ ౦ ౦
బెల్లము కొత్తవి	౨౭ ౦ ౦
కందులు కొత్తవి	౨౨—౨౩ ,,
అలుసందలు	౨౮ ౦ ౦
చింతపండు కొత్తవి	౧౯ ౧ ౦
కుసుమలు	౧౯ ౭ ౦
మెంతులు శే ౧౬	౩ ౭ ౦
ఆముదం శే ౧౨	౫ ౭ ౦
ధనియాలు శే ౧౬	౧౨ ౮ ౦
మంచినూనె శే ౧౨	౩ ౧౪ ౦
ఎల్లిగడ్డ శే ౧౨	౪ ౪ ౦
నెయ్యి నెం ౧ శే ౪౦	౬౪ ౦ ౦
నెయ్యి నెం ౨ శే ౪౦	౪౦ ౦ ౦
అల్లం శే ౧౨	౪ ౦ ౦
వెండి తు ౧౦౦	౭౨ ౦ ౦
బంగారం ,, తులం ౧కి	౨౬ ౭ ౦
హావరను కంపెని	౧౪ [illegible]
నోట్లు	౧౪ ౨ ౦
హుండీ	౧౪ [illegible] ౦

సులోచనములు.

మన దేహమునకు మొదటి అలంకార వస్తువేది. ఈ సంగతి మీరెప్పుడైన యోచించితిరా అట్టివేది యెన్నుపు రోగ నివారణకై దోష నివారణకై గాంచుట పెద్దలకు బాలురలకు విశదమే గదా

అవి మీయారోగ్యతకెంత హేతు భూతమో ఆలోచించితిరా? అట్టి కన్నుల యందెట్టి రోగముండినను బాధ్యారము సంభవించుచుండి అతిత్వరగ నలిసిపోవుట, పోటు, నీరు కారుట మొదలగు రోగము లను నివృత్తించు మందు యొద్ది? ఈ రోగములు రూపుమాపు చరక సంహితలో చెప్పిన శాస్త్రోక్త ప్రకారము సులోచనములు మా వద్ద వ్రజాక్షతో దొరుకును.

రావల్ సులోచనములు కంపెని,

జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

జగత్ప్రసిద్ధి కెక్కినది   రిజిస్టరు చేయబడినది

కామినియా నూనె.

ఉష్ణప్రదేశములకిది ఆమోఘమైన వాసనద్రవ్యము ఇది వెంట్రుకలు ఊడిపోకుండ కాపాడుచు, వాటి అభివృద్ధిని, సొగసును హెచ్చించును నెత్తియందు గలుగు మంటను పోగొట్టును. పట్టితలను మాన్పును. రంగుపోయిన వెంట్రుకలకు మామూలురంగు నిచ్చును.

దీనియం... మనోహరమైన సువాసనగలదు ఈ ఉపయోగించిన తరువాత మెదడుకు ఉత్సాహమును, చల్లదనమును కలిగించి యోచనను కలిగించును.

హెచ్చరిక — కామినియా నూనె ప్రతి పట్టణమందును, గ్రామమందును, ప్రతి నాగరికతగల వారి గ్రామములో దొరుకును. ఇతర తక్కువ రకపు నూనెల నిచ్చి „ఇది కూడను శ్రేష్ఠమైనదే" అని వర్తకులు చెప్పుదురు. మీరట్లు మోసపోవదు. ఎల్లప్పుడును కామినియా నూనె తప్పక కొను వారికే నిజమని స్థిరపరచుకొనుడు.

హోల్ ఏజంట్లు —

ఆంగ్లో ఇండియన్ డ్రగ్గు అండు కెమికల్ కంపెని

285, జుమ్మామసీదు మార్కెటు,

బొంబాయి

సోల్ ఏజంట్లు —

పూర్ణదాస్ రంఛోడ్దాస్.

చార్ మినారు.

హైదరాబాదు.

ఉపయోగించుడు

"ఇలెక్ట్రానిక్ కంపెనీ"

యొక్క హిందూస్థానమునందు ప్రఖ్యాతి ప్రశంసింపబడిన, మేకు, సరుకు ఫర్నిచరు, అన్నిరకముల తీగెలు, లైటింగు చేయుటకు ప్రతి ఫిట్టింగు దొరకును,

... మార్కెట్టు

... జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు (దక్కను)

విత్తనములు   మొలకలు

టమాటు

పలువిధములైన బీన్స్, గోబి, పెద్ద మిరపకాయ, గోబిపువ్వు, వంకాయ, మొక్కజొన్న, నోలు కోల్, బెండకాయ, బటాని, టమాటు యింక ఇతర కూరగాయ, పుష్పవిత్తనములు మరియు మొలకలమ్మగలము. తోటలువేయు నియమములు తెలుపుదుము. వృక్షముల గూర్చి సలహానిత్తుము. వెలలు తెలుపు పట్టిక ఉచితము.

ఎం.ఆర్. సిద్దరామయ్య ఎఫ్.ఆర్.ఎచ్.ఎస్ (లండన్)

తో టవ్యవసాయ నిపుణుడు.

హాయినిస హార్టికల్చరల్ ఇనిస్టిట్యూట్,

బురెటిన్ ఆఫీసు సమీపము,

౧౩౦. జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు.

BAIJNATH & Co.,
Residency Bazars,
Hyderabad Dn.

All electrical works done by expert electricians

Wiring Contractors

Rewinding A.C. & D.C. Motor Ceiling Fans. Motor Cars Dynamo Armatures, Wiring for any make of cars

Batteries charging day and night, Batteries repairs undertaken and also replacing plates and separators.

Motor repairing, Overhauling and painting are also undertaken.

WE STOCK

Royal Card tyres and tubes at best discounts.

We earnestly solicite your enquiries especially for articles mentioned on these sides.

We undertake to satisfy you.

... ప్రకటనలు

...

గోలకొండ ముద్రాక్షరశాల,

రూపుబజారు,

హైదరాబాదు (దక్కను)

ఉద్గ్రంథము   శీఘ్రంపు వెల!!!

పూర్వగాథాలహరి

హిందూ పవిత్ర గ్రంథములగు చతుర్వేదములలో, అష్టాదశ పురాణములలో, ఉపనిషత్తులలో తెలుపబడిన మహా ఋషులు, మునులు, రాజులు, ఆచార్యులు, ధర్మప్రవక్తలు, వేదాంతులు, సాధ్వీమణులు మొదలగు నానావిధ స్త్రీ పురుషులను గూర్చి, సవిస్తరముగను, సులభముగను తెలుపు ప్రచండకోశము. అకారాదిగ రచింపబడినది. ఒకానొక పురుషునిగూర్చిగాని, స్త్రీనిగూర్చిగాని వివిధ పురాణములలో గల భేదము చక్కగ నిరూపింపబడినది. సంస్కృతాంధ్రములందలి ఎన్నో గ్రంథపఠనముచే లభించు జ్ఞానము ఈ యొక్క గ్రంథపఠనముచే లభించగలదు. ఆంధ్ర వాఙ్మయమునందిట్టి పుస్తకమిదియొక్కటియే. స్త్రీలు, పురుషులు, పండితులు, పామరులు చదివి యానందించు సులభ వచనము. గ్రంథాలయము లందుండ తగినది పెద్ద యాకృతి ౫౫౦ పుటలు. చక్కని క్యాలికో బైండు గ్రంథకర్త—వేమూరి శ్రీనివాసరావు బి. ఏ. బి. ఎల్. గారు దీని వెల కల్గారు రూ॥ ౭-౦-౦ లు. అయినను, నిజాంరాష్ట్రవాసులకు మాత్రి ౭-౦-౦ కే యియ్యబడును.

చిరునామా —

వి. రామచంద్రరావు

౨-౬౦ ముకిలిముజంగుబాగు.

౧౪౫

హైదరాబాదు (దక్కను)

రబ్బరు స్టాంపులు

మా వద్ద అన్నివిధముల రబ్బరుస్టాంపులు మేలైనవి

చాల చౌక ధరలకు తయారు చేయబడును వివరాల పట్టిక ఉచితము.

ముజఫర్ కంపెని, రబ్బరుస్టాంపుల మేకరు,

శ్రీరంగరాజులు సమీపము, మార్కెటు రోడ్డు,

హైదరాబాదు.

విండిలు

తరగతి తెనుగు సనాతన ధర్మము. ఎం ము శాస్త్రీయందలి అన్ని పాఠశాలలోను చదువబడుచున్న అత్యుత్తమ వేదాంత గ్రంథము.   వెల. 1-0-0

సనాతన ధర్మ పీఠిక   „ 0-1-0

హాస్యలు (చిత్రకథలు)   „ 1-0-0

ములుగు వెంకటరమణయ్య,


ఖమ్మంమెట్టు (నిజాం).

ప్రభుత్వావసరములు పూర్తిజేయును.

ప్రపంచమం దన్ని సంస్థలును డాజి బ్రదర్సు కమర్షియల్ బండ్లను వయోగించును. జమైకాలోని కింగ్స్టనునందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును, తపాల శాఖ వారును ఆస్ట్రేలియా యందలి ఇతర ప్రభుత్వ శాఖలును, ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువయే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారియని మీకే తేటపడును. అందఱును ఇతర రకముల బండ్లకన్న డాజి బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవియును, తక్కువ వ్యయమునకే నివియు, వల చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలుసు కొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.



Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars. The Post Offices at Kingston, Jamaica; at Bombay, India; at Capetown, South Africa; and several government departments in Australia—to mention only a few.

Deep, heavy channel frames, reinforced all-vanadium springs, ample body dimensions, the prodigal use of fine alloy steels and drop forgings—all tell a story of exceptional efficiency. All tell why Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much larger *rated* capacity.

Dodge Brothers Screen Commercial Car - - -

Dodge Brothers Touring Car - - - - -

Graham Brothers 1-Ton Chassis - - - - - - -

Graham Brothers 1½-Ton Chassis - - - - - - -

Delivered

బొంబాయి సైకలు ఏజెన్సీ

అండు మోటారు లిమిటెడ్.

౫౨, ౫౩, జేమ్సుస్ట్రీటు
సికింద్రాబాదు (దక్కన్),

టెల్గ్రాము—మోటర్ ప్రెస్సు. టెలిఫోను నం. ౨౧౬.

DODGE BROTHERS COMMERCIAL CARS

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
ట్రూపుబజారు, హైదరాబాదు, దక్కన్.
సంవత్సరమునకు చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక, ౦-౧-౪

STAMP.

Printed and Published by S. Pratapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.